శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## టీటీడీ పాలక మండలి సభ్యురాలుగా
### ప్రమాణస్వీకారం చేయడం అదృష్టం



**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా రెండవసారి నియమితులైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవా రం ఉదయం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నా యుడు, ఇతర సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయంలో బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవసా ్థనం బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తిరుమలలో ఎక్కడా కూడా సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా తమవంతుగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఇటువంటి మంచి అవ కాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కుమారుడు డాక్టర్ అర్జున్‌రెడ్డి, కుమా ర్తె నీలిమారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, చైతన్యకృష్ణ, వంశీ కృష్ణారెడ్డి, సూరా శ్రీనివా సులురెడ్డి, చెంచు కిషోర్, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, అశోక్‌రెడ్డి, నాగరాజు, వెంకటరమణమ్మ, అమరావతి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## పది దేవాలయాలకు ఒక్కరే ఇఒ
### ఆలయాల ఆలనాపాలనా ఏలా సాధ్యం



**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త :** పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి ఆలయం ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి సుమారు పది దేవాయాలకు ఇఒ, కాగా అలయాల అభివృద్ధి అన్ని ఆయన ఒక్కడే చేయడం సాధ్యమా ! తిరుపతి జిల్లా వెంకటగిరి ఆలయ ఇఒ,జొన్నవాడ దేవస్ధానం ఆలయానికి ఆయనే ఇక గ్రూప్ టెంపుల్స్ కి ఆయనే ఇఒఇన్ని ఆలయాల ఆలనాపాలనా ఒక్క అధికారి వల్ల సాధ్యమేనా! జొన్నవాడ దేవస్ధానం ఏసి స్ధాయి ఆలయం.ఈ ఆలయానికి ఏసి స్ధాయి అధికారి ఒక్కరు పరిపూర్ణంగా ఉంటే పూర్తి స్ధాయిలో న్యాయం జరుగుతుంది. అలాగే ఆలయానికి ఛైర్మన్ కూడా ఉంటే ఇఒ,ఛైర్మన్ ఇద్దరి సమన్వయంతో ఆలయంలో అన్ని కార్యక్రమాలు వేడుకగా జరుగుతాయి. ప్రస్తుతం జొన్నవాడ కామాక్షితాయి ఆలయానికి ఛైర్మన్,పాలక మండలి ఉందో లేదో తెలియదు! దీనికి తోడు పది దేవాలయాలకు ఒక్క ఇఒ . ఏలా మల్లికార్జునస్వామి,కామాక్షితాయి దేవస్ధానంలో కార్యక్రమాలు వేడుకగా జరుగుతాయి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.ఇకనైనా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి జొన్నవాడ ఆలయానికి ఏసి స్ధాయి అధికారిని ఏర్పాటు చేసి కామాక్షితాయి ఆలయానికి పూర్వవైభవం తేవాలని పలువురు కోరుతున్నారు

## ఆదాలతో మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారిని బుధవారం సాయంత్రం కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగంటి మహీధర్ రెడ్డిగారు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇరువురు నాయకులు పలు అంశాలపైన చర్చించారు.

## రెండు లారీల్లో ఉన్న రేషన్‌బియ్యం పట్టివేత

**కావలి, నవంబర్06 ప్రభాతవార్త** ఎన్ని ఆంక్షలు ఉన్నా రేషన్‌బియ్యం మాత్రం నల్లబజార్‌కు నిత్యం తరలిపోతుంది. వివిధ శాఖల అధికారుల నిర్లక్ష్యం, అవినీతివల్ల పేదలకందాల్సి న రేషన్‌బియ్యం యథేచ్ఛగా తరలిస్తున్నారు. అప్పుడప్పుడు పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నాయి. కావలి పట్టణంలో ఎంతోమంది బాబులు రేషన్‌బియ్యం అమ్మకాలు సాగిస్తున్నారు. కోటీశ్వరులైన వారు ఎంతోమంది ఉన్నారు. వారిలో కొంతమంది అధికారులు కూడా ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలో కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున రూరల్ పోలీసులు రెండులారీల్లో తరలివెళుతున్న 55టన్నుల రేషన్‌బియ్యాన్ని పట్టుకున్నారు. చెన్నైకు తరలిస్తుండగా ఈ రెండు లారీలు పట్టుకుని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ లారీలను రూరల్ స్టేషన్‌కు తరలించారు. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరావు ఆదేశాలమేరకు కావలి రూరల్ యస్‌ఐలు బాజీబాబు, కె.బాలకృష్ణయ్యలు పోలీసు సిబ్బందితో దాడులుచేసి పట్టుకున్నారు. ఇదిలా ఉంటే కావలి పట్టణంలో జోరుగా రేషన్‌బియ్యం వ్యాపారం రేషన్ బియ్యం తరలింపు కట్టడిచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కావలి పట్టణంలోని కొన్ని రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం బాగోతం బాగా సాగుతుందని విశ్వశనీయ సమాచారం.

## హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్య...
### పాఠశాల ఎదుట విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన

**నెల్లూరు క్రైమ్ నవంబర్ 6 ప్రభాతవార్త** ఏం కష్టం వచ్చిందో ఏమో తెలియదు కానీ పదవ తరగతి చదువు తున్న ఓ విద్యార్థి తాను ఉంటున్న హాస్టల్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నెల్లూరు నగరంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథలతో పాటు సేకరించిన సమాచారం వరకు... ముత్తు కూరు మండలం ఆర్ఆర్ కాలనీకి చెందిన దువ్వూరు ప్రణీత్ (15) నెల్లూరు నగర్ శివాలర్లలోని ధనలక్ష్మీ పురంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతూ అక్కడే హాస్టల్లో ఉంటున్నాడు. ఇటీవల దస రా సెలవులు కూడా ఇంటికి వెళ్లి వచ్చాడు. బుధవారం ఉదయం హాజరైన ప్రణీత్ మధ్యాహ్నం లంచ్ చేసేందుకు హాస్టల్ కి వచ్చాడు. హాస్టల్లో ఆ గదిలో ఎవరూ లేని సమయం గమనించి అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. అనంతరం విద్యార్థి మృతి పై యాజమాన్యం ప్రణీత్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పాఠ శాల వద్దకు చేరుకున్న ప్రణీత్ తల్లిదండ్రులు బిడ్డ మృతదేహం వద్ద విలపిస్తున్న తీరు అందరికంట కన్నీ ళ్లు తెప్పించింది.

**తల్లిదండ్రుల ఆందోళన** తమ కుమారుడు మృతి చెందిన విషయాన్ని తమకు ఆలస్యంగా తెలియజేశారని, పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రణీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాఠ శాల ఎదుట ఆందోళనకు దిగారు సమాచారం అందుకున్న నెల్లూరు రూరల్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, సీఐ వేణు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి శాంతింప చేశారు. సంఘటనపై సిఐ వేణు మాట్లాడుతూ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని, ఆత్మహత్యకు పాల్పడే ముందు తాను చదవలేక పోతున్నానని, ఏమి అనుకోవద్దు అంటూ తల్లికి రాసిన ఉత్తరం గమనించామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం విద్యార్థి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,నవంబర్6ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం 7,081 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.656 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2300, కండలేరు వరద కాలువకు పదివేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99. 438 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## శరవేగంగా కార్తీక లక్ష దీపోత్సవ ఏర్పాట్లు



**నెల్లూరు రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో జరగనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 8, 9, 10 తేదీల్లో నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానంలో లక్ష దీపోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన వేదిక పనులు పూర్తికాగా, దీపోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ పనులు చేస్తున్నారు. యాగశాల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నాసిక్ త్రయంబకేశ్వరంలోని శివుడి నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## కాకాణి నోరు అదుపులో పెట్టుకోకుంటే ఊరుకోం
### మంత్రి పదవి పోయేసరికి కాకాణికి మితి భ్రమించినట్లుంది
### రాష్ట్రాబివృద్ధికి చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
### జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల



**నెల్లూరు,నవంబరు6 ప్రభాతవార్త-విద్య** ఓ ఆడబిడ్డకు రక్షణ కల్పిస్తామని తమ పార్టీ అధినేత,రాష్ట్ర డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్ అంటే దానికి సమర్ధించకపోగా గేలిచేసేలా మాట్లాడటం సిగ్గుచేటని ఇప్పటికైనా మాజీ మంత్రి కాకాణి తన నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి, కోర్‌కమిటీ సభ్యులు గునుకుల కిషోర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్దానిక గోమతి నగర్‌లోని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తు వైకాపా అధికారంలో ఉన్నన్న సమయంలో 10 ఏళ్లపాటూ సర్వేపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉంటూ ఒక్క రూపాయి నిధులు తీసుకువచ్చి అభివృద్ధిచేయలేని కాకాణి, యదేచగా సహజవన రులను దోచుకుని కోట్లు సంపాదించిన కాకాణికి నేటు మంత్రి పదవి పోయ్యే సరికి మతి భ్రమించిన ట్లుందన్నారు. అందుకే తమ పార్టీ అధినేతపై అవాక్కులు, చవాక్కులుపేలుతున్నారని ఆరోపిం చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సోమిరెడ్డి సర్వేపల్లి సమస యలపై హుందాగా వ్యవహరించి , అందరితోచర్చించే వారన్నరు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న చందం గా తమ అధినేత గ్రామాభివృద్ధికి నడుం బిగించాం న్నారు. అలాగే మంత్రి నారాయణ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి రాజదాని అభివృద్ధితోపాటూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్పష్టంచేశారు. వైకాపా లాగా అప్పులు తెచ్చి సంక్షేమం పేరుతో ప్రజా ధనాన్ని లూటీ చేయలేదని పేర్కొన్నారు. తమరి పార్టీలో ఉన్న అవినీతి , చేతకాని తనం వంటి వాటి ని పక్కన పెట్టి తమ అధినేతపై పరుషపదజాలంతో మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుందరరామిరెడ్డి, హేమచంద్ర, విశ్రాంత ఇంజనీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ టెస్ట్ కు అన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 6, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ శిక్షణ కొరకు ఈనెల 10 న జరుగబోవు స్క్రీనింగ్ టెస్ట్ కు అన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర్ రావు సంబంధిత అధికారులను కోరారు.డీఎస్సీ శిక్షణార్థులైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణ కొరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ కొరకు సమన్వయ కమిటీ సమావేశం డి ఆర్ ఓ ఛాంబర్ లో బుధవా రం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ, ఈ నెల 10 న ఉదయం 10:30 గంటల నుండి 1:30 వరకు ఆన్లైన్ విధానంలో జిల్లాలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, నెల్లూరు, జెనెక్స్ విజన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ టెక్నాలజీ, నెల్లూరు, గీతాంజలి ఇన్సి ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గంగవరం, పి బి ఆర్ విశ్వోదయ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కావలి, డి బి యస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మద్దూరుపాడు, కావలి, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, కందుకూరు లలో జరుగునన్నారు. జిల్లాలో మొత్తం 499 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కు హాజరవుతారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మంచినీటి వసతి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థులందరూ ఉదయం 10 గంటలకు ఖచ్చితంగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవా లని, అదేవిధంగా స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోన్స్, క్యాలిక్యులేటర్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు పరీక్షా కేంద్రం లోనికి అనుమతి లేదన్నారు. జ్ఞానభూమి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలు విషయమై అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ నెంబర్ 95816 30003 సంప్రదించవచ్చు నన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, ఐ టి డి ఎ పిఒ పరిమళ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పెంచలయ్య, ఇంజనీరింగ్ కాలేజీ ప్రతినిధులు హాజరయ్యారు.

## ఆత్మవిశ్వాసంతో గెలుపే లక్ష్యంగా క్రీడల్లో పోటీపడాలి
### డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్‌జిల్లాస్థాయి కబడి పోటీలు
### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**కావలి, నవంబర్06 ప్రభాతవార్త** ఆత్మవిశ్వాసంతో గెలుపే లక్ష్యంగా క్రీడల్లో పోటీపడాలని నెల్లూరు టీచర్స్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అండర్ 19,68వ అంతర్‌జిల్లాస్థాయి కబడిపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడి ఆసియా క్రీడలస్థాయిలో కబడి ఆడేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించినపుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, అతిధులను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ దామిశెట్టి శ్రీనివాసులునాయుడు, కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ పివి.రావు, డివిఇఓ మధుబాబు, ఆర్ఐ శ్రీనివాసులు, స్టేట్ కబడి అబ్జర్వర్ గంగాధర్, నెల్లూరుజిల్లా అండర్19 ఆర్గనైజింగ్ కార్యదర్శి శిరీష, డియస్‌డిఓ రాజు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వై.సత్యనారాయణ, జెబి కళాశాల ఫిజికల్ డైరక్టర్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పిహెచ్‌యస్ స్కూల్ పిడి చిరంజీవి, డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరక్టర్ దాసరి శివసాగర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు : శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త** నెల్లూరు 30వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. నక్కా గోపాల్ నగర్ లో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న రోడ్లు, పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. రూరల్ ప్రజలు చరిత్ర సృష్టించే మెజారిటీతో తనను గెలిపించారని పేర్కొన్నారు. ఎక్కడా రాజకీయ వివాదాలకు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని టిడిపి శ్రేణులకు సూచించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 26 డివిజన్లకు కోటి రూపాయల చొప్పున 26 కోట్లు త్వరలో కేటాయించనున్నామని, ఆ నిధులతో ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు చేయిస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.



## ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి జరుపుకుందాం

**నెల్లూరు రూరల్, నవంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు ,జిల్లా ఉపాధ్యక్షులు గౌరవనీయులు టి బాలసుధాకర్ ఆధ్వర్యంలో ఈనెల 14 మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అదేవిధంగా ఈనెల 19 మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇంద్ర గాందీ జయంతి సందర్భంగా మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న నెహ్రూ విగ్రహానికి మరియు ఆర్టీసీ బస్టాండ్ వద్దన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ఆ రెండు విగ్రహాల వద్ద పరి శుభ్రం చేసి అలంక్నర చేయాలని నెల్లూరు నగరపాలక కమిషనర్ ను కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి షేక్ అల్లావుద్దీన్, ఆరవ రామ్మోహన్రావు, వై మల్లికార్జున్రెడ్డి బద్రి, మల్లికార్జున రావు, కె ఆదినారాయణ, షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ఏర్పాటుపై గ్రామస్తులు అభ్యంతరం

**సైదాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త :** తమ గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఈ విషయమై సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదని ఊటుకూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం రోజున నెల్లూరులోని ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో గ్రామానికి దూరంగా మద్యం దుకాణం ఏర్పాటు చేశారని, ప్రస్తుతం గ్రామానికి మధ్యలోనే దుకాణం ఏర్పాటు చేయడం వల్ల మహిళలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసకెళ్లిన ఫలితం లేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామం మధ్యలో ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరారు.

## నేడు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్న ఇన్‌ఛార్జీ బుర్రా



**కందుకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ బుధవారం ఉదయం 10గంటలకు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.10వేలు విరాళం అందజేసిన పవని నాగేంద్ర ప్రసాద్



**లింగసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్‌కు గత రెండు నెలల నుంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విరాళాలు అందజేస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అనూషకి మొగిలిచర్ల దత్తాత్రేయ స్వామి మందిరం ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ ధర్మపత్ని జయలక్ష్మీ రూ.10వేలు అందజేయడం జరిగింది. వీరు గత నెలలో 25వ తేదీ అన్న వితరణకు అన్న క్యాంటీన్‌కు రూ.7వేలు అందజేశారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



**కందుకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కందుకూరు పట్టణానికి చెందిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు ఏర్పాటు కొరకు రూ.3 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజనల్ అధికారి పి.బాలసుబ్రహ్మణ్యం, కందుకూరు సీఐ వెంకటేశ్వరావు, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భీమవరంలో ఆర్ఎస్‌కే రైతు శిక్షణా కార్యక్రమం



**ఉలవపాడు, నవంబర్ 6, ప్రభాతవార్త :** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో ఆర్ఎస్‌కే రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడులో ప్రధాన పంటలు అయిన మామిడి, వరి పంటలలో కేవీకే ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త జి.ప్రసాద్ మొగ్గ దశ నుండి పిందె దశ, కాయ దశ వరకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఉలవపాడు మామిడికి జీ1 ట్యాగ్ గుర్తింపుకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్త వెంకటేష్ మామిడి, వరిలో యాజమాన్య పద్ధతులు, జీవ రసాయన ఎరువులు ఎలా ఉపయోగించాలి అని రైతులకు వివరించారు. ట్రిచోడర్మ విరిడే, అజోస్పైరల్లమ్మ్ వంటి బయో ఫెర్టీలేజర్స్, జిగురు అట్టలు కేవీకేలో అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన అధికారులు వారి శాఖల కార్యక్రమాలు గురించి వివరించారు. ఆర్ఎస్‌కే సిబ్బంది వెంకటరావు, చరిత, రైతులు పాల్గొన్నారు.

## నేడు పొదలకూరుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక



**పొదలకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ నెల 6వ తేది గురువారం పొదలకూరుకు రానున్నారు. నిమ్మ మార్కెట్ యార్డును సందర్శించనున్నారు. అనంతరం డ్రిప్, స్పిర్‌లపై రైతులకు జరిగే అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆట,పాటలతో కూడిన విద్యను అందించాలి



**వింజమూరు, నవంబర్ 6ప్రభాత వార్త:** అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అంది స్తూనే చిన్నారులకు ఆట,పాటలతో ఉల్లాసంగా గడుపుతూ విద్య నేర్చుకునేలా కార్యకర్తలు చూడాలని ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని కొత్తూరు అంగన్‌వాడీ కేంద్రంలో ఇసిసిఇ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర పరిధిలోని పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు అంగన్‌వాడీ కేంద్రం అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 3నుంచి6సంవత్సరాల పిల్లలను తల్లిదండ్రులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించడం వలన వారిలో అనేక అభివృద్ధులు జరుగుతాయని , ఆటపాటలతో కూడిన విద్యతో బడి అంటే ఇష్టం ఏర్పడుతుందని కావున ప్రతి తల్లిదండ్రులు వారి చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం వేడిగా భోజనంతోపాటు పాలు, గుడ్డు అందించి వారి ఆరోగ్యానికి , వారి భవితకు అంగన్‌వాడీ కేంద్రం పునాదిగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ కార్యకర్త సుధారాణి , గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌లో వరి రకాలు వాటి కాల పరిమితిపై అవగాహన




**బుచ్చి నవంబర్ 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రామచంద్రాపురం,ఇసుకపాళెం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఒ సురేంద్రరెడ్డి రబీసీజన్‌లో వరి రకాలు వాటి కాల పరిమితిపై రైతులకు అవగాహన కల్పించారు. దీర్ఘ కాలిక వరి రకాలను అక్టోబర్ 15 నుండి నవంబర్ వ తేది వరకు, స్వల్పకాలిక రకాలు నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వతేది వరకు వేసుకోవచ్చునని చెప్పారు. రైతులు వరి నాట్లు వేసేటప్పుడు నారు కొనలను తుంచి నాటడం వల్ల పురుగుల తెగుళ్ల ఉధృతిని చాలా వరకు తగ్గించ వచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఏఏ ఎం మీరయ్య, కె.శ్రీలత, సిహెచ్ సుగుణ రైతులు పాల్గొన్నారు.

## జగదేవిపేట పీహెచ్‌సీని సందర్శించిన 104 ఎఫ్‌డీసీ జిల్లా నోడల్ అధికారి దయాకర్



**ఇందుకూరుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త :** 104 ఎఫ్‌డీసీ జిల్లా నోడల్ ఆఫీసర్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పీఎల్ దయాకర్ జగదేవి పేట పీహెచ్‌సీని సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. 24గంటలు వైద్య సిబ్బంది విధుల్లో ఉండాలని ఆసుపత్రిలో కాన్పులు ఎక్కువ సంఖ్యలో జరగాలని, కాన్పు మంచిగా నిర్వహించి తల్లి బిడ్డను క్షేమంగా పంపినట్లయితే తద్వారా ప్రభుత్వ హాస్పిటల్‌కు మంచి పేరు కావడం ఎక్కువ మంది కాన్పు చేయించుకునేందుకు ముందుకు వస్తారని, గర్భిణీ స్త్రీలకు హాస్పిటల్ నందు హెల్త్ చెకప్ చేయడంతో పాటు వారికి మంచిగా కౌన్సిలింగ్ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకునే విధంగా ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచిగా ఆరోగ్య సేవలు అందించడంతో పాటు వైద్య సిబ్బంది మంచిగా రిసీవ్ చేసుకోవాలని అన్నారు. పేషెంట్లకు మంచిగా వైద్యం చేస్తూ ఓపీ సంఖ్యను పెంచిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి.కిషోర్ కుమార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు, ఫార్మసీ ఆఫీసర్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ హైమావతి, స్టాఫ్ నర్సులు రమీజా, శివ జ్యోతి, ఎఫ్ఎన్ఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి



**కందుకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** కందుకూరు మండలంలోని దొండపాడు, ఆనందపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 25 శాతం రాయితీతో రైతు సేఆ కేంద్రాల్లో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా ట్రైకోడెర్మా విరిడి పౌడర్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. రబీ సీజన్లో రైతులు పంటలకు భీమా చేసుకోవాలన్నారు. శ్రీరంగపురం, దొండపాడు గ్రామాల్లో వరి నాట్లు వేస్తున్నారని, వరి యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ మాభాష, పాలూరు, దొండపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు సీహెచ్ బ్రహ్మయ్య, జూనియర్ పశువైద్య అధికారి షేక్ వెంకటేశ్వర్లు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నదానం



కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త: కోవూ రు మండలం పడుగుపాడులోని నాగుల పుట్ట వద్ద బుధవారం గుండుబోయిన మస్తానయ్య దంప తుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలం పైగా నాగుల చవితి మరుసటి రోజు నాగులపుట్ట వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించడం , భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవా యితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకుడు కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, కోటిలింగాలు, టీడీపీ నాయకులు ఉన్నారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

## పెరమనలో మెడికల్ క్యాంపు



**సంగం నవంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం పెరమన గ్రామంలో జ్వరాలు ఉన్నాయన్న సమాచారంతో స్ధానిక పిహెచ్‌సి వైద్యాధికారి ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది పెరమన గ్రామం మొత్తాన్ని లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా స్ధానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతు వర్షాలు పడుతున్న నేపద్యంలో ప్రజలందరు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని అన్నారు. వేడివేడిగా తయారు చేసిన పదార్దాలు మాత్రమే భుజించాలని,పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని అన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మల్లెం కొండయ్య, హెచ్ ఆరోగ్యమేరి, వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## వరినారుమడిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన



**గుడ్లూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** సాలిపేట, మోచెర్ల రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వరి నారుమడిలో పోషకాల యాజమాన్యం గురించి వివరించారు. ఆరోగ్యవంతమైన నారు పెరుగుదలకు నారుమడిని బాగా దున్ని 2-3 సార్లు దమ్ము చేసి, చదును చేసి నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసి ఎత్తైన నారుమళ్ళు తయారు చేసుకోవాలన్నారు. ఒక ఎకరం సరిపడా నారు పెంచడానికి 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని( ఒక కిలో విత్తనం చల్లేముందు, మరో 12-14 రోజులకు) 1 కిలో భాస్వరం, 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులు దుక్కిలో వేయాలన్నారు. నారుమడిలో జింకులోపాన్ని గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాములు జింకు సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. తుప్పు రంగు మచ్చలు లేదా ఇటుక రంగు మచ్చలు కనపడితే జింకు లోపంగా గుర్తించాలన్నారు. అంతే కాక లేత చిగురుకు తెల్లగా మారి ఆకులు నిర్జీవమైతే ఇనుప ధాతులోపంగా గుర్తించి సవరణకు లీటరు నీటికి 20 గ్రాములు అన్నభేదిని 2 గ్రాములు నిమ్మ ఉప్పు కలిపి వారం వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఫారుక్ ఖాన్, గ్రామ ఉద్యాన సహాయకురాలు ఝాన్సీ, ఏహెచ్ఏ ఎం.గోపి, రైతులు పాల్గొన్నారు.

## గుడ్లూరు మండలానికి రానున్న మాజీ ఎమ్మెల్యే బుర్రా



**గుడ్లూరు, నవంబర్ 6 ,ప్రభాతవార్త :** నేడు గురువారం మాజీ ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ గుడ్లూరు మండలంలో పలు విశేష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 11గంటలకు గుడ్లూరు మండలంలోని మొగుళ్లూరు గ్రామంలో గౌడపేరు శ్రీను కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు. ఉదయం 11.30గంటలకు గుడ్లూరు మండలంలోని పాజర్ల గ్రామంలోని పాటి నవీన్‌కు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కావున గుడ్లూరు మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

## పెద్దపవని, ముత్యాలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**లింగసముద్రం, నవంబర్ 6 ,ప్రభాతవార్త :** మండలంలోని పెద్దపవని, ముత్యాలపాడు రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారి టి.అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో పంట సాగు చేసే పంటలకు రైతులు తప్పనిసరిగా భీమా చేసుకోవాలని ప్రకృతి వైపరీత్యాలు వల్ల ఏదైనా పంట నష్టం జరిగితే అటువంటి వారికి నష్టపరిహారం వస్తుందని ఆయన చెప్పారు. 25 శాతం రాయితీతో మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో శనగ విత్తనాలు ప్రభుత్వం ద్వారా అందజేయడం జరుగుతుందని, శనగ పంట సాగు చేసే రైతులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద పావని పశువైద్యాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పశుపోషకులు పశుగణనకు సహకరించాలని అలాగే నట్టల నివారణ మందును డివార్మింగ్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అసిస్టెంట్ మాల్యాద్రి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఎస్‌కే నజీర్, ఎం.ప్రేమ్‌బాబు, మాజీ సర్పంచ్ నాయబ్ రసూల్, రైతులు పాల్గొన్నారు.

## కావలి గాయత్రినగర్ పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్



**కావలి, నవంబర్06 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నట్లు కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్థానిక గాయత్రినగర్ పరిసర ప్రాంతాల్లో పురపాలకసంఘ పారిశుధ్య విభాగం బుధవారం ఫాగింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ రోజునుంచి ప్రతిరోజూ దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేస్తామన్నారు.

# పందులు ఇలా.. రోగాలు వస్తే ఎలా..!



కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త : ప్రస్తుతం వర్షా కాలం సీజన్ కావడంతో కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో పందుల స్వైర విహారం కొనసాగుతోంది. ప్రధానంగా శాంతినగర్ 2వ వీధి ప్రాంతంలో ఈ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఒక వైపు ఈ ప్రాంతంలో ఉన్న దుంపల కాలువ, చీలికాలువ పూర్తిగా ఆక్రమణకు గురి కావడంతో ఆ కాలువ పూడికతీతకు నోచుకోలేదు. ఫలితంగా ఆ ప్రాంతంలో నిత్యం పందుల స్వైర విహారం కొనసాగుతూనే ఉంది. ఈ రహదారి గుండా ప్రజలు వెళ్లాలంటే ముక్కు మూసుకుని భయంతో వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఈ వర్షాకాలం సీజన్‌లో ఈ



పందుల కారణంగా అనేక రోగాలు వచ్చే అవకాశం ఉందని ఒకవైపు వైద్య ఆరోగ్య సిబ్బంది పేర్కొంటున్నా అపారిశుధ్యం కారణంగా పరిస్థితి దారుణంగా మారింది. ఈ పందుల వలన ఎక్కడ అంటువ్యాధులు ప్రబలుతాయో అని ఈ ప్రాంత వాసులు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి పందులను ఊరికి దూరంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## విత్తన శుద్ధితో చీడపీడలను తగ్గించుకోవచ్చు




**సైదాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త :** విత్తనశుద్ధితో చీడపీడలను తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం గ్రామ సభ నిర్వహించి నారుమడులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉల్లికోడ్ నివారణ కార్బోఫ్యురాన్ 3జీ గుళికలను రైతులు వేసుకోవాలని తెలిపారు. విత్తనశుద్ధి చేసుకోవడం ద్వారా మొదటి 15-20 రోజులు చీడపీడల భారిన పడకుండా పైరును కాపాడుకోవచ్చని ఆమె రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

## గండవరంలో గ్రామసభ




**కొడవలూరు, (విడవలూరు), నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలం గండవరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో రీ సర్వే గ్రామసభ తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం సంబంధించి సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా గ్రామ సభలో గాని తహశీల్దార్ కార్యాలయంలో అయినా తెలియజేయమన్నారు. తదుపరి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్ది వెబ్ ల్యాండ్ నమోదు చేస్తానన్నారు. రీ సర్వే నెంబర్, విస్తరణం నమోదులో తప్పిదాలు జరగకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి అరుణ్ కుమారి, మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ఐ సునీల్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి



**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడు తున్న రోగులు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్ప కుండా మందులు వేసు కోవాలని, లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు 2వ సచివాలయం పరిధిలో బుధవారం ఎఫ్‌డీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కేంద్రాల్లో చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడమే కాకుండా ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలో ఉన్న పౌష్టికాహారం ప్యాకెట్లను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

## స్మశాన స్థలం అక్రమన ముస్లింలు ఆవేదన



**విడవలూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు గ్రామ పంచాయితీలో ముస్లీంలకు కేటాయించిన స్మశాన స్థలాన్ని కొంత మంది అక్రమణ చేశారని కొడవలూరు విడవలూరు ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్‌కె ఖలీల్ భాషా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండే స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించారు. అయితే కొంత మంది శవ రాజకీయాలు చేస్తూ మతాల మధ్య వివాదాలు తలపెడుతున్నారు. తమకు కేటాయించిన స్థలంలో మరణించిన వారిని పూడ్చి పెడుతుంటే రాజకీయాలు చేయడం సరైన విధానం కాదని తెలియజేశారు. స్మశాన స్థలం అక్రమణ తొలగించాలని ఇటీవల తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాలేశా, మాలిక్, మస్తాన్, స్థానిక ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## విచారణలో వాస్తవాలు వెల్లడిస్తాం



**వింజమూరు,నవంబర్6ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పై ఎంపిటిసి సభ్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థా యిలో విచారించి నిధులు దుర్వినియో గమైతే చర్యలు తీసుకుంటామని డిఎల్‌పిఒ మాధవీలత పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పంచాయతీపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిధులు దుర్వినియోగమైతే తదుపరి చర్యలకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. వింజమూరు ఎంపిటిసి సభ్యురాలు యాకసిరి భవాని సర్పంచ్‌పై 12అంశాలకు సంబంధించి నిధులు దుర్వినియోగం చేసిందనే ఆరోపించారని ముఖ్యంగా పారిశుధ్యం నిధులు, జెసిబితో పనులు చేయించి నిధులు దుర్వినియోగం, తాగునీరు , డ్రైనేజీ నిర్మాణాల్లో నిధులు దుర్వినియోగమయ్యాయని వీటన్నింటికి సంబంధించిన రికార్డులను తాము స్వాధీనం చేసుకొని పూర్తిస్థాయిలో విచారిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవాని , జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో పొలం పిలుస్తుంది



**విడవలూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని రామతీర్థం, రామచంద్రపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది. జిఏపి పొలంబడి కార్యక్రమాలను జిల్లా వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సి. మారుతీ దేవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వ్యవసాయంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చు అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. వెంకటకృష్ణయ్య, విఏఏలు ఎం. సాయి మహేష్, వెన్నెల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామసభలు రైతులకు ఉపయోగకరం




**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామ సభలను ఆ గ్రామాలకు సంబంధించిన రైతులు పూర్తిస్థాయిలో ఉప యోగించుకోవాలని తహసీల్దార్ నిర్మలా నందబాబా తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో బుధవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల కు సంబంధించి సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి రైతుకు న్యాయం చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 18 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వేణురెడ్డి, ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, పంచాయతీ కార్యదర్శి సలీమ్, తదితరులు ఉన్నారు.

## శ్రీనిధి బకాయిలు వేగవంతం చేయాలి



**విడవలూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలో శ్రీనిధి బకాయిలు వేగవ ంతంగా వసూలు చేయాలని శ్రీనిధి ఏజీఎం కామాక్షయ్య స్థానిక సంఘ మిత్ర కార్యాలయంలో వివోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో గ్రూపులకు లోన్ మంజూరు కావాలంటే శ్రీనిధి బకాయిలు 45 మంది వివోఏలు చెల్లింపు వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 16వ తేదిన అందరూ బకాయిలు చెల్లించినట్లయితే జిల్లాలో మోడల్ సంఘమిత్ర కార్యాలయంగా గుర్తింపు రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకమ్మ, సిసిలు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదాలతో మాజీ మంత్రి మహీదర్‌రెడ్డి భేటీ



**కందుకూరు, నవంబర్ 6 ,ప్రభా తవార్త :** నెల్లూరు పార్లమెంట్ నియో జకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీ లకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభా కర్‌రెడ్డిని బుధవారం సాయంత్రం మాజీ మంత్రి మానుగుంట మహీదర్‌రెడ్డి మ ర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు లోని ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇరువురు నాయకులు పలు అంశాలపై చర్చించారు. ఇరువురు భేటీ పట్ల కందుకూరు నియోజకవర్గంలో వాడివేడి చర్చలు నడుస్తున్నాయి.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి



**వరికుంటపాడు,నవంబర్ 6,ప్రభాతవార్త :** మండలంలో ఉపాధ్యాయులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలంటూ మండల యూటిఎఫ్ నేతలు ఇన్‌చార్జి మండల విద్యాశాఖాధికారి -1 షేక్ మస్తాన్‌వలి కి విన్నవి ంచుకు న్నారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో నూతన ంగా ఎంఈఓ -1 గా భాద్యతలు చేపట్టిన మస్తాన్‌వలి ని యూటి ఎఫ్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధ్యాయ సమస్యలను ఆయనకు వారు వివరించారు. అలాగే పెద్దిరెడ్డిపల్లి,కాకొల్లువారిపల్లి ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్పందించిన ఆయన వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమములో యూటిఎఫ్ నేతలు మేడసాని సుబ్బారావు, రావెళ్ల నాగార్జున, సుబ్రమణ్యం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల గురించి రైతులకు అవగాహన




**కొడవలూరు, (విడవలూరు), నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలం కమ్మపాలెం, రాచర్లపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జిల్లా వ్యవసాయ అధికారిని ఈ. శైలజ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి గురించి తెలుసుకోవాలి అదే విధంగా పచ్చిరొట్ట విత్తనాలు ఉపయోగాలు తెలియజే శారు. భూసార పరీక్షలు ఫలితాలు ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని అవగాహన కలిగించారు. నాట్లు వేసే సమయంలో వరి చివరి ఆకులు తొలగించి నాటినట్లయితే గుడ్ల దశలో ఉన్న తెగుళ్ల రాకుండా నివారించవచ్చని సలహా ఇచ్చారు. రాచర్లపాడు గ్రామంలో పచ్చిరొట్ట వరి పంటను పరిశీలించి వివరించారు. అంతకుముందు నారుమడులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీలక్ష్మి, ఏఈఓపి వెంకటరావు, పంచాయితీ కార్యదర్శి మనోహర్, విఏఏ సుజిత్, మనోహర్, నవీన్, వివిఏపి రామకృష్ణ, ఉప సర్పంచ్ టి. కళ్యాణ్ కృష్ణ, గ్రామ నాయకులు బి. సతీష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట పైర్లపై రైతులు దృష్టి సారించాలి




**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతులు పచ్చిరొట్ట పైర్లు పెంచి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే రైతులు దిగుబడిని పెంచుకునే విషయంలో సాగు ఖర్చులను తగ్గించుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా రైతులు పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమువంటి వాటిని పెంచి అనంతరం వాటిని కలియదున్నడం వలన నేల ఆరోగ్యం బాగుపడి పోషకాలన్నీ పైరుకు అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు లేకుండా పురుగుమందులు విచక్షణా రహితంగా వాడుకోవడం వలన సాగు ఖర్చులు పెరగడమే కాకుండా మిత్ర పురుగులు కూడా నశించిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు ఉన్నారు.

## రాష్ట్రబడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి కేటాయింపులు పెంచాలి

**బిట్రగుంట, నవంబర్8, ప్రభాతవార్త:** రాష్ట్రబడ్జెట్‌లో ఆరోగ్యరంగానికి స్థూలుత్పత్తి ఆరుశాతానికి పెంచాలని రాష్ర్ట ప్రజారోగ్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ మేకల వెంకటరమణయ్య ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖా మంత్రులకు విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కరంగ వున్నాయనిఐదేళ్ళలోపు పిల్లలు మరియు మహిళలలో రక్తహీనత ఎక్కువగ వుండడం వైరల్‌ఫీవర్స్, కీళ్ళనొప్పులు, చర్మరోగాలు వంటి వ్యాధులతో తీవ్రంగ బాధపడుతున్న వారిని ప్రజారోగ్యవేదిక ఆద్వర్యంలో నిర్వహించిన వైద్యశిభిరాలలో గుర్తించామన్నారు. అంతేకాకుండ దక్షణాది రాష్రాలతో పోలి స్తే మనరాష్ట్రంలో శిశుమరణాలరేటు ఎక్కువగ వుందన్నారు. కలుషిత నీటిద్వార డయోరియావ్యాధి ప్రభలుతుందని దీనికోసం అందరికి సురక్షిత మైన త్రాగునీటిని అందించాల్సిన అవసరం వుందని ఈసందర్భంగ ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండ రాష్రంలో తెలంగాణాలో మాదిరిగ ప్రభుత్వం కాన్సర్ ఆసుపత్రి పిల్లల సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్, హైదరాబాదులో నిమ్స్‌లాగ విశాఖలో విమ్స్ అభివృద్ధి చేయాలని వీటన్నింటికోసం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలన్నారు. గతంలో రాష్ట్రస్థూల ఉత్పత్తిలో రెండుశాతంకంటే తక్కువగ వుందిని ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దీనిని ఆరుశాతంకు పెంచాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈఅంశాలను సత్వరమే పరిశీలిస్తారని ప్రజారోగ్య వేదిక ఆశిస్తుందోన్నారు.

## స్టేజ్ నిర్మాణం కొరకు భూమి పూజ



**అనంతసాగరం, నవంబర్6ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సాంస కృతిక , వివిధ కార్యక్రమాలకు అవసం^మయ్యే స్టేజ్ కొరకు అదే పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న బయాలజీ ఉపా ధ్యాయుడు , వైఎస్ఆర్ టిఎ కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి తన సొంత నిధులతో బుధవారం స్టేజ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న , ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎఇఒ మాట్లాడుతూ పాఠశాల స్టేజ్ నిర్మాణానికి సుమారు 5లక్షల రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఉపాధ్యాయులు మెట్టుకూరు సుబ్బారెడ్డి నిర్మించడం గొప్పవిషయమన్నారు. ఈసందర్భంగా ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గమేషా ప్యాక్టరీ వద్ద ఉద్రిక్త



**కొడవలూరు, (విడవలూరు), నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలం రాచర్లపాడు గ్రామం లో ఉన్న గమేషా ప్యాక్టరీ వద్ద స్థానికులకు ఉపాధి కల్పించాలని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గమేషా ఫ్యాక్టరీని ఆపివేశారంటూ యాజ మాన్యం చెప్పుకుంటూ బినామీ కంపెనీలు ఏర్పాటు చేసి బయట వ్యక్తులు చేత పనులు చేయించడం యాజమాన్యం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక టిడిపి నాయకులు భాస్కర్ మాట్లాడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి ప్యాక్టరీ నిర్మాణం ముందు పేద భూములను, కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు స్థానికులను మరిచి అన్యాయం చేస్తున్నారు. టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పందించి స్థానికులకు ఉపాధి కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## శ్రీసాంబశివ ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, నవంబర్6(ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నూతన కళ్యాణమండ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. శ్రీసాంబశివ ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వర్‌రెడ్డి దంపతులు భూమిపూజ చేశారు. అనంతరం కంచిపరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తాను మాతృగడ్డ పై మమకారంతో నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించానన్నారు. ఇందులో భాగంగానే ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిత్యఅన్నదాన పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. మానవసేవే మాధవ సేవ అని, అన్నం పరబ్రహ్మస్వరూపమన్నారు. ఈ నిత్య అన్నదాన పథకం భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు, అవరోధాలు లేకుండా విజయవంతంగా ముందుకు తీసుకెళ్ళడానికి ఒక నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో నెల్లూరుపాళెంలో ఏర్పాటు చేస్తున్న ఈ మెగా కళ్యాణమండపానికి అనుబంధంగా నిత్యఅన్నదాన పథకాన్ని చేర్చి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఆకలితో వచ్చేవారికి వారి ఆకలిని నిర్విరామంగా కొనసాగించాలనేదే తమ ప్రధాన లక్ష్యమన్నారు. అందువలనే ఈకళ్యాణమండపాన్ని నిర్మించి ఇక్కడ వచ్చే ఆర్థిక వనరులను ఈనిత్య అన్నదాన పథకం వినియోగానికి కేటాయిస్తామన్నారు. తమ ట్రస్ట్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందిస్తున్నారని వారి సేవలను ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా తమ సామాజిక సేవా కార్యక్రమాలకు అందరూ తమకు తోడ్పాటును ఇవ్వాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో తమిళనాడు ఐఎఎస్ అధికారి మధుసూధన్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, నియోజకవర్గానికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు , విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిని సత్కరించిన కావలి అమరా



**కావలి, నవంబర్6 ప్రభాతవార్త** బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిని కావలి అన్నపూర్ణమార్కెట్ ప్రముఖ వస్త్రవ్యాపారనేత జియస్‌టి మెంబర్ బిజెపినేత అమరా వెంకటసుబ్బారావు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపిలో చురుకైనపాత్ర పోషించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అమరాను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి ఆర్‌డి విల్సన్, కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేతలు అంచిపాక కమల, పూనూరు మాధవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి అమరాను బిజెపి కండువాతో సత్కరించారు.

## వైభవంగా నాగపంచమి వేడుకలు



**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని నాగులపుట్ట వద్ద టీడీపీ సీనియర్ నాయకులు గుండుబోయిన మస్తానయ్య దంపతులు బుధవారం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పుట్ట వద్ద రుత్వికుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్ర దాయబద్ధంగా పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తమ మొక్కు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యోగులకు ఎన్.ఐ.సీ ద్వారా శిక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 6,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ సూచనల మేరకు కార్పొరేషన్ అదనపు కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలో పనిచేయుచున్న ఉద్యోగులకు సిబ్బందికి ఎన్ఐసి టీం వారి ద్వారా ఈ ఆఫీస్,ఈ ఫైలింగ్ నిర్వహణ పై శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఇనాయతుల్లా తోపాటు అన్ని సెక్షన్ల అధికారులు, సూపరింటెండెంట్లు,ఉద్యోగులు సిబ్బంది కంప్యూటర్ ఆపరేటరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు



**సైదాపురం, నవంబర్ 6,ప్రభాతవార్త** మండలంలో ఎవరైనా ప్రభు త్వ భూముల్లో కాని, మైనింగ్ లీజు గడువు ముగిసిన భూముల్లో కాని అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దార్ రమాదేవి, ఎస్సై కాంతికుమార్ హెచ్చ రించారు. మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామ సమీపంలో లీజు గడువు ముగిసి ఉన్న కనకదుర్గ మైన్, జయలక్ష్మీ మైన్‌లను రెవెన్యూ, పోలీసు శాఖ బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ భూముల్లో తవ్వకాలు సాగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై కాంతికుమార్ హెచ్చరించారు.

## చంద్రబాబు ఆదేశాలమేరకు టిడిపి సభ్యత్వాలను 60శాతం పూర్తిచేస్తాం!



**కావలి, నవంబర్ 6 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు ఆదేశాలమేరకు టిడిపి సభ్యత్వాలను 60శాతం పూర్తిచేసే దిశగా సభ్యత్వాలను నమోదు చేస్తున్నామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలిలోని మాలేపాటి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాలేపాటి పాల్గొని మాట్లాడారు. పార్టీ సభ్యత్వం పొందడంవలన జరిగే ప్రయోజనాలు తెలియ చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్యంత వేగవంతంగా చేస్తున్నామన్నారు. ఈ సభ్యత్వాల నమోదుకూడా ఒక చరిత్ర సృష్టించబోతుందన్నారు. ఇదిలా ఉంటే అభివృద్ధివైపు రాష్ట్రాన్ని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు ఆదేశాలు పాటించడమే శిరోధార్యంగా భావిస్తామన్నారు. వైసిపి పాలనలో రోడ్లు, కాలువలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎన్డిఎ కూటమి ప్రభుత్వంలో రోడ్లు, కాలువలు నిర్మాణానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. వైసిపి దుర్మార్గపు పాలనలో రోడ్లు గుంతలమయమై ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని రాకపోకలు సాగించారన్నారు. ఈ ప్రభుత్వంలో గుంతలన్ని పూడ్చివేసే కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టారన్నారు. ప్రజల రాకపోకలు సుగమంగా ఉండాలన్న ధ్యేయంతో ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. చంద్రబాబువస్తే వర్షాలు ఉండవని విమర్శలు గుప్పించిన వైసిపి నేతలకు చెంపపెట్టులా వర్షాలు విస్తారంగా కురిసాయన్నారు. చెరువులన్ని జలకళను సంతరించుకున్నాయన్నారు. రైతులకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మరోసారి రైతుప్రభుత్వంగా పేరువచ్చిందన్నారు. చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇచ్చినమాట ప్రకారం దీపం పథకం, యిసుక ఉచిత స్కీమ్‌లను అమలుపర్చడంలో చంద్రబాబునాయుడు విజయం సాధించార న్నారు. అందరి మన్నలను పొందుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నకిలి మద్యం అమ్మి వేలాదికోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎన్డిఎ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.

**-బెల్ట్‌షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తాం!** చంద్రబాబు ఆదేశాలమేరకు బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు స్పష్టం చేశారు. కూల్‌డ్రింక్ షాపుల్లో మద్యం అమ్మకాన్ని కూడా నిషేధించేలా చర్యలు చేపడతామన్నారు. మద్యాన్ని ఎమ్మార్పి ధరలకే అమ్మాలన్నారు. ప్రభుత్వానికి ఎవరూ చెడ్డపేరు తేవదన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపిలో వర్గాలు లేవన్నారు. ఒక్క దగదర్తి మండలంలోనే భారీగా సభ్యత్వాలు నమోదుచేయడంలో తన సోదరుడు రవీంద్రనాయుడు, తాను ప్రతిష్టాకరంగా తీసుకున్నామన్నారు.

## మహా కార్తీక దీపోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త** : నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద ఈ నెల 15వ తేది నిర్వహిస్తున్న మహా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద పిలుపునిచ్చారు. కోవూరులోని శివాజీనగర్, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం కోవూరులోని శ్రీ భావనారుషి భక్త జన సేవా సమాజం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివకేశవులకు ఎంతో ప్రీతిపాత్రమైన విశేషమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ దేవదేవుని కరుణా కటాక్షములతో శ్రీ స్వర్ణ లింగేశ్వర స్వామి, ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో లోక కళ్యాణార్థం ఈ నెల 15వ తేది శుక్రవారం ఉదయం 6 గంటలకు రామలింగేశ్వర ప్రతిష్ట చేసి స్వామివారికి పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్తీక దీపోత్సవ వేడకల్లో ఈ ప్రాంత ప్రజలు పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భావనారుషి భక్తజన సేవాసమితి సభ్యులు డి. శీనమ్మ, జె. బాబయ్య, దశరథరామయ్య, కె. ఆదిలక్ష్మి, ఎం. శ్రీనివాసులు ఉన్నారు.

## ప్రతి మద్యంషాపు ముందు ఎంఆర్‌పి రేట్లు బోర్డు తప్పనిసరి

### బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు : ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్



**కోవూరు నవంబర్ 6 ప్రభాతవార్త** జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా అనధికారికంగా మద్యం బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తు అటువంటి వాటిపై తీవ్రస్థాయిలో చర్యలు తప్పవని ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. కోవూరులోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి మద్యం షాపు ముందు తప్పని సరిగా ఎంఆర్‌పి ధరల పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. ఏషాపు వారైనా ఎంఆర్‌పి ధరల కంటే అధికంగా విక్రయిస్తే అటువంటి షాపులపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఎక్సైజ్ శాఖలో పనిచేసే అధికారులుగాని,సిబ్బందిగాని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా అలసత్వం ప్రదర్శించినా అటువంటి వారిపైనా కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఎక్కడైనా అనధికారికంగా బెల్ట్‌షాపులు ఏర్పాటు చేస్తే ఆ సమాచారాన్ని సమీపంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌కు తెలియజేస్తే అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎక్సైజ్ సిఐ కిషోర్‌కి పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారంతో సంబరాలు



**కొడవలూరు, (విడవలూరు), నవంబర్ 6, ప్రభాతవార్త :** కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలుగా ప్రమాణ స్వీకా రం చేసిన సందర్భంగా కొడవలూరు పంచాయితీ టిడిపి నాయకులు పోలే రమ్మ గుడి దగ్గర కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనసున్న నాయకురాలు ప్రశాంతి రెడ్డి ఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజల ఆశీర్వాదం పొందాలన్నారు. అనంతరం సంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నక్క రమణయ్య, అంబాటి విజయ్, కోవూరు వెంకీ, ఒట్టూరు శ్రీనివాసులు యాదవ్, మోర సుశాంత్, జిడ్డు వెంకట అభిలాష్, కోవూరు సుజి, మోర రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిఈఓను సత్కరించిన అపస్మా నాయకులు



**నెల్లూరు, నవంబరు6 ప్రభాతవార్త-విద్య** ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావును బుధవారం నెల్లూరుజిల్లా అపస్మా ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అపస్మా నాయకులు డిఈఓను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో ప్రయివేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను డిఈఓ దృష్టికి తీసుకువచ్చారు.తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నేతాజీసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటాద్రి, కోశాధికారి కృష్ణారావు, సహాయ కార్యదర్శి అంకిరెడ్డి, అన్నీ నియోజకవర్గాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సాలిపేట బీసీ కాలనీ నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలి - సబ్ కలెక్టర్ శ్రీపూజకు వినతి



**కందుకూరు, నవంబర్ 6 ,ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు పరిధిలోని సాలిపేట బీసీ కాలనీ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని బుధవారం నాడు కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పోర్టు ప్రారంభంలో మా గ్రామాన్ని సర్వే చేసి ఇంటి నెంబర్లు ఇచ్చారు, మా పంచాయతీలోని కర్లపాలెం, సాలిపేట ఎస్టీ ప్రజలకు ప్యాకేజీ అందజేశారు. మాకు మాత్రం ప్యాకేజీ ఇవ్వలేదు. పరిశ్రమల కోసం మా భూములు తీసుకున్నారు. రైల్వే ట్రాక్ కోసం మా భూములు తీసుకున్నారు. ట్రాక్ వలన 60 ఎకరాలు మా పంట భూములు పాడైపోయాయి. భూములు తీసుకుని మా గ్రామం అక్కడే ఉంటే, వేము జీవనాధారం కోల్పోతాం, కావున మా భూములతో పాటు మా ఇళ్లకు కూడా నష్టపరిహారం అందజేసి మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సీఐటీయు జిల్లా నాయకులు జీవీ కుమార్, సాలిపేట గ్రామసూత్తులు, అట్లా కోటయ్య, శ్రీరామ్ మూర్తి, కే.వాసుదేవరావు, ఎస్.కృష్ణ, చల్లా వేముల స్వామి, బందారు రామారావు, నరేంద్ర, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ వెంటనే మీ గ్రామాన్ని సందర్శించి పరిశీలన చేసి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఎరువులు కావాల్సిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



పొదలకూరు, నవంబర్ 6, ప్రభాతవార్త ఎరువులు కావాల్సి న రైతులు ఆర్ఎస్‌కెలకు వచ్చి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏడిఏ ఏ. వాసు తెలిపారు. బుధవారం మండలంలోని విరువూరు, సూరాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ వాసు మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఆర్ఎస్‌కెల ద్వారా వరి విత్తనాలు కెఎన్ఎం 1638 రకమును కేజీకి 5 రూపాయిలు రాయితీతో ఉన్నాయని అలాగే ఎరువులు యూరియా, డిఏపి, కాంప్లెక్సు ఎరువులు కావాల్సి న రైతులు ఆర్ఎస్‌కెలకు వచ్చి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే వరిలో ఎరువులు యాజమాన్యంను నీటి యాజమాన్యంను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త హసీనా భాను, ఏఇఓ ఏడుకొండలు నాయక్, ఎంపిఇఓ ఇంద్రజ, వీఎఏ వెంకటేష్, విహెచ్ఎలు, రైతు సంఘ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోండి



**చేజర్ల నవంబర్ 6 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని వావిలేరు పాడేరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పొదలకూరు సబ్ డివిజన్ ఏడిఏ శివ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలలో ఉన్న రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం మండల వ్యవసాయశాఖాధికారి శశిదర్‌తో కలిసి శివనాయక్ సమావేశంలో మాట్లాడుతు వ్యవసాయశాఖ వాటి అనుబంధ శాఖలపై అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం,బుధవారం పంటలను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి సూచనలు సలహాలు అందజేస్తారని ఆయన తెలిపారు. నారుమడులు ఎప్పుడు వేసుకోవాలో యాజమాన్య పద్దతులపై గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో వావిలేరు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖాధికారులు రైతులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్లపై విచారణ

**నెల్లూరు, నవంబర్ 6 ,ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో కొంత మందికి వేసిన డిప్యూటేషన్లపై ఫిర్యాదులందడంతో బుధవారం మెడికల్ ఆఫ్ డైరక్టరేట్ నుంచి జేడీ కామేశ్వరప్రసాద్ నెల్లూరు వచ్చారు. డిప్యుటేషన్లపై విచారించారు. వైద్యశాలలో అందుకు సంబంధించిన ఉత్తర్వులను పరిశీలించారు. అలాగే మర్రిపాడు మండలం కృష్ణాపురం పీహెచ్‌సీకి డిప్యుటేషన్‌పై వచ్చిన డాక్టర్ వంశీకృష్ణ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా విధులకు దుమ్మా కొట్టి పీజీ కోర్సు చేసేందుకు వెళ్లారు. ఈ విషయంపై కూడా విచారణ జరిపారు. ఈ వ్యవహారంలో కొన్ని లోపాలు వెలుగు చూశాయి. జేడీ కామేశ్వరప్రసాద్ ఇక్కడే ఉంది. గురువారం కూడా సంతపేటలోని వైద్యశాఖ కార్యాలయంలో మరింత లోతుగా విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారు.

## అఖండ దీపం వద్ద మొక్కులు





**కోవూరు, నవంబర్6 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా రెండవసారి నియమితులైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారంప మాణస్వీకారం అనంతరం వేమిరెడ్డి దంపతులు శ్రీవారిని దర్శించుకుని అనంతరం అఖండ దీపం వద్ద భక్తిశ్రద్ధలతో టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి చిత్రపటాన్ని కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు డాక్టర్ అర్జున్‌రెడ్డి, కుమార్తె నీలిమారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, చైతన్యకృష్ణ, వంశీ కృష్ణారెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, చెంచు కిషోర్, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, అశోక్‌రెడ్డి, నాగరాజు, వెంకటరమణమ్మ, అమరావతి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## లింగనిర్ధారణ చేస్తే కేసులు నమోదు చేస్తాం

**నెల్లూరు, నవంబర్ 6 ,ప్రభాతవార్త-వైద్యం** స్కానింగ్ సెంటర్ల యజను మానులు లింగ నిర్ధారణ చేసినట్లు తేలితే చట్టరిత్యా కేసులు నమోదు చేస్తామని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్‌వలి స్పష్టం చేశారు. బుధవారం వైద్యశాఖ మాస్ మీడియా అధికారి కనకరత్నంతో కలిసి డాక్టర్ ఖాదర్‌వలి పలు స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జయభారత్ ఆసుపత్రి, శ్రీ సాయి కిరణ్మటర్నిటి, ఫెర్టిలిటి ఆసుపత్రి, దీప్తి ఫెర్టిలిటి సెంటర్, ఫైన్ హాస్పిటల్, రోహిణి గైనిక్ ఇన్ఫెర్టిలిటీ, మెటర్నిటిక్లినిక్‌లో ఉన్న స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేశారు. అక్కడి రికార్డులు పరిశీలించి గర్భవతులకు సంబంధించిన స్కాన్ ఫారమ్- ఎఫ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీఅండ్పీ ఎన్‌టీ చట్టం ప్రకారం స్కాన్ చేసిన ప్రతి గర్భిణీ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. స్కాన్ సెంటర్ల వద్ద ధరల పట్టికలను సందర్శించాలన్నారు. నివేదికలను ప్రతినెల 2వ తేదీ నాటికి వైద్యశాఖ కార్యాలయంలోని డెమో విభాగం నందు సమర్పించాలన్నారు. అంతకుమ ఉందు జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ అధికారి డాక్టర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో ప్రైమ్ చిల్డ్రన్ ఆసుపత్రి, ఒకే స్పెషాలిటీ ఆసుపత్రి, గాయత్రి స్కాన్ సెంటర్, శ్రీ సాయి చేతన హాస్పిటల్‌లలో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, ముని, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**వరికుంటపాడు, నవంబర్ 6 , ప్రభా తవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూధన్‌రావు అన్నారు.బుధవారం మండలంలోని పామూరుపల్లి గ్రామంలో గ్రామ పార్టీ నాయకుడు తెల్లగొర్ల వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా చేపట్టిన సిమెంటు రోడ్ల నిర్మాణానికి మండల కన్వీనర్ చంద్ర మధుసూ ధన్‌రావు పూజలు చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందని ,ఇచ్చిన ప్రతి హామిని నేరవేరుస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ,మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు అందించడం వంటి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో గ్రామ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## దువ్వూరు కాలువకు నీటిని విడుదల చేసిన అధికారులు



**సంగం నవంబర్ 6 ప్రభాతవార్త :** మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ఆదే శాల మేరకు దువ్వూరు కాలువకు మొదటి పంటకు ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. బస్‌స్టాండ్ సమీపంలో ఉన్న దువ్వూరు కాలువ రెగ్యులేటర్ వద్ద దువ్వూరు కాలువ రెగ్యులేటర్ ద్వారా డిఇ పెంచలయ్య, ఏఇ వినయ్ పూజలు నిర్వహించి వంద క్యూసిక్కులు నీటిని విడుదల చేశారు. 4 వేల ఎకరాలకు ఈకాలువ ద్వారా సాగునీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. మొదటి కారుకు సాగునీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.